## అపోలో ఫార్మసీలో ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలి

### జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** అపోలో ఫార్మసీ నందు ఉద్యోగాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పనా అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ బుధవారం ఒక ప్రకటన తెలిపారు. జిల్లా ఎంప్లాయిమెంట్ కార్యాలయము, ఐటిఐ క్యాంపస్ వికారాబాదు నందు నవంబర్ 29 శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అపోలో ఫార్మసీలో సుమారు 50 పోస్టులు ఉన్నాయని వీటికి అందరు అర్హులని తెలిపారు. ఈ ఉద్యోగానికి పదవ తరగతి, ఇంటర్ డిగ్రీ, బి -ఫార్మా,డి-ఫార్మ్,ఎం -ఫార్మసీ విద్యా అర్హత కలిగి ఉండాలని ఆయన సేర్కొన్నారు. ఇట్టి ఉద్యోగాలు వికారాబాద్, మోమిన్‌పేట్ లోని ప్రఖ్యాత ప్రైవేటు పరిశ్రమల యజమాన్యము తమ పరిశ్రమలకు అవసరమగు సిబ్బందిని ఈ జాబ్ మేళ ద్వారా ఎంపిక చేసుకుంటారని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఇతర వివరములకు జాబ్ మేళా నిర్వాహకుడు మియాసాబ్ 9676047444 ద్వారా సంప్రదించవచ్చునని ఆయన తెలిపారు.



రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్

వార్త

## చురుకుగా టిడిపి సభ్యత్వ నమోదు

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్ మండలంలో చేపట్టిన టిడిపి సభ్యత్వనమోదు కార్యక్రమానికి మంచి స్పందన వస్తుందని ఆపార్టీ మల్కాజ్‌గిరి పార్లమెంట్ అడహాక్ కమిటీ సభ్యులు వేముల సంజీవగౌడ్ అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఎదులాబాద్, ఘణాపూర్, లింగాపూర్‌లలో బుధవారం టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ సభ్యత్వం పొందిన వారికి ఐదు లక్షల ప్రమాదభీమా సౌకర్యం కల్పించినట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో స్వచ్ఛంధంగా పలువురు టిడిపి సభ్యత్వం తీసుకుంటున్నారని తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు వేణుగోపాలరావు, పోలగోని సుబాష్‌గౌడ్, పూస నర్సింగ్‌రావు, అందోజీ శ్రీనివాస్, పూస నర్సింహ్మ, అలివాద జనార్ధన్, మాచర్ల పాండు, అశోక్, సదానందం, చంద్రయ్య, నానావత్ కిషన్‌నాయక్, ఈరమ్మ, సాయి తదితరులు పాల్గొన్నారు.

# కల్వకుర్తికి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల

### ఎమ్మెల్యే సొంత గ్రామం ఖానాపూర్ శివార్లలో ఏర్పాటు

### సత్వర అభివృద్ధి దిశగా తలకొండపల్లి మండలం

### కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

**తలకొండపల్లి నవంబర్ 27,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేస్తున్న జీవో నెంబర్ 190 ద్వారా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణానికి పూనుకొని రాష్ట్రంలో ముందుగా కొన్ని పాఠశాలలు ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా కల్వకుర్తి నియోజకవర్గంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణం కోసం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి పాఠశాలను మంజూరు చేయించారు. తలకొండ పల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో గల ప్రభుత్వ భూమిలో ఈ పాఠశాల ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో మారుమూల గ్రామంలో ఉన్న తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామానికి పాఠశాల మంజూరు కావడంతో మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. తలకొండపల్లి మండలం ఖానాపూర్ గ్రామంలో సర్వేనెంబర్256 లో 55.22 ఎకరాల ప్రభుత్వ భూమి నిరుపయోగంగా ఉంది. గతంలో ఈ ప్రభుత్వ భూమిలో డంపింగ్ యార్డ్ నిర్మాణం కోసం ప్రభుత్వం జీవో ఇచ్చినప్పటికీ మండల ప్రజలు వ్యతిరేకించడంతో అప్పటి ప్రభుత్వంతో జీవోను రద్దు చేయడం జరిగింది. ఇపుడు ఆభూమినుంచే 25 ఎకరాలను కేటాయించారు. హైదరాబాదుకు అతి సమీపంలో కేవలం 60 కిలోమీటర్ల దూరంలో రోడు వెంబడి ప్రభుత్వ భూమి ఖాళీగా ఉండడంతో పాఠశాల నిర్మాణానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చొరవ తీసుకొని మంజూరు చేయించారు. దీంతో మండలంలో తాలూకా స్థాయి పాఠశాల ఏర్పాటవుతుండటంతో తలకొండపల్లి మండలం రూపు రేఖలు మారనున్నట్లు పలువురు ఆశాభావం వ్యక్తపరుస్తున్నారు. ఈ పాఠశాలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓబీసీ కులాలకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు చదువుకోనున్నారు. ఇందులో గురుకులాలను ఒకే చోట నిర్మించి మినీ ఎడ్యుకేషన్ హబ్‌గా అభివృద్ధి చేయాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఆకాంక్షిస్తుంది. నాణ్యమైన విద్యతోపాటు ఇంటర్నేషనల్ పాఠశాలకు దీటుగా తరగతి గదులు విద్యార్థులకు అన్ని వసతులు సౌకర్యాలు కల్పించనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తెలియజేస్తుంది. ప్రైమరీ నుంచి ఉన్నత చదువుల వరకు ఇక్కడే రెసిడెనియల్ ఏర్పాటు చేసి ప్రభుత్వం పెద్ద ఎత్తున విద్యాసంస్థ వస్తుందని గ్రామస్తులు ఆశతో ఉన్నారు. ఒక్కొక్క పాఠశాలకు125 కోట్ల రూపాయల మేర అభివృద్ధి నిధులు మంజూరు చేయను ఉండడంతో ఖానాపూర్ చుట్టుపక్కల భూముల ధరలకు రెక్క లొస్తున్నాయి. ఈ ప్రభుత్వ భూమిలో సర్వే అధికారు లు కాంటూరు సర్వే నిర్వహించారు. 25 ఎకరాలను ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం సర్వే ద్వారా గుర్తించారు. ఈ రెసిడెన్షియల్ పాఠశాల పనులు పూర్త యితే తలకొండపల్లి మండలం ఎంతో అభివృద్ధికి నోచుకుంటుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా వెల్లడించారు.



ఖానాపూర్ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్సి పాఠశాల నిర్మించే స్థలం



ప్రభుత్వ భూముల్లో కాంటూరు సర్వే నిర్వహిస్తున్న సర్వే అధికారులు



రూపురేఖలు మారనున్న నిరుపయోగంగా గుట్టలతో ఉన్న ప్రభుత్వ భూమి



ఘట్‌కేసర్‌లోని విద్యుత్ కార్యాలయం

## అవినీతికి నిలయంగా విద్యుత్ కార్యాలయం

### -అధికారులు, సిబ్బంది లంచగొండితనం

### -నెల రోజుల్లోనే ఘట్‌కేసర్‌లో రెండుసార్లు ఏసీబీ దాడి

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** ఘట్‌కేసర్‌లోని విద్యుత్ కార్యాలయం అవినీతికి నిలయంగా మారుతోంది. వివిధ కరెంట్ పనుల కోసం వచ్చే ప్రజల నుంచి అధికారులు, సిబ్బంది డబ్బులు గుంజుతున్నారు. ఎలక్ట్రిషియన్, మీటర్ రీడింగ్ సిబ్బంది నుంచి ఉన్నత స్థాయి అధికారి వరకు లంఛాల పేరుతో వినియోగదారులను పీడిస్తున్నారు. గతంలో విద్యుత్ కార్యాలయంపై ఏసీబీ దాడులు చేసి అధికారులు పట్టుకున్న సంఘటనలు జరిగాయి. తాజాగా మంగళవారం ఓవ్యక్తి నుంచి రూ.15 వేలు లంఛం తీసుకుంటూ విద్యుత్ ఏఈఈ, లైన్ఇన్స్పెక్టర్, సిబ్బంది ముగ్గరు కూడా ఏసీబీ అధికారులకు చిక్కారు. విద్యుత్ తీగలు మార్చడానికి, కరెంట్ స్తంభం తొలగించడానికి, కొత్త మీటర్ మంజూరు చేసి బిగించడానికి, ఇంటికి దగ్గర ఉన్న కరెంట్ తీగలను పక్కకు తరలించడానికి, కంపెనీల వద్ద కరెంట్ పనులు, భవనాలకు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు తదితర పనులకు అధికారులు, సిబ్బంది ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేసి మరి పనులు చేయిస్తునా న్నరనే ఆరోపణలు ఉన్నాయి. గత నెలలో ఘట్‌కేసర్ మున్సిపల్ ఏఈ, వర్క్ఇన్‌స్పెక్టర్లు ఎంబీ చేయడానికి కాంట్రాక్టర్ నుంచి లంఛం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన విషయం విధితమే. నెలరోజుల వ్యవధిలోనే ఘట్‌కేసర్‌లో రెండుసార్లు ఏసీబీ దాడులు చేయడంతో అవినీతి ప్రభుత్వ అధికారులు, సిబ్బందిలో గుబులు రేపుతోంది. ప్రజలు డబ్బులు ఇస్తూ తమ పనులు చేయించుకుంటు న్నారే గాని తాము లంఛాలు ఇచ్చినట్లు బయటకు చెప్పలేకపోతున్నారు. కార్యాలయాలకు వెళ్లి చెపు ్పలు అరిగేలా తిరిగినా పనులు చేయడం లేదని సిబ్బందికి మాత్రం డబ్బులు ఇస్తే అంతా తామే చూసుకుంటామని చెబుతున్నారని ప్రజలు అంటున్నారు. ఏపని కావాలని చేయించుకోవాలన్నా కరెంట్ సిబ్బంది డబ్బులు ఆశిస్తున్నారని వినియోగదారులు, రైతుల నుంచి విమర్శలు వస్తున్నాయి. కొందరు అధికారులు, సిబ్బంది కంపెనీలు, అపార్ట్‌మెంట్ల నిర్వహకుల నుంచి నెలనెలా మాముళ్లు కూడా వసూలు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఎల క్ట్రికల్ పనులు, కార్యాలయం నిర్వహణ వంటి పనులకు టిజి ఎస్‌పిడిసిఎల్ సంస్థ నుంచి ఆర్థిక వనరులు లేక పోవడంతో సిబ్బంది వినియోగదారులకు ఖర్చుల పేరుతో డబ్బు వసూలు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఏసీబీ దాడులతోనైనా కరెంటోళ్ల లంచగొండితనం మాసిపోవాలని స్థానికులు ఆశిస్తున్నారు.

### ఏడిఈ విజయ్‌కుమార్‌రెడ్డి వివరణ

ఘట్‌కేసర్ విద్యుత్ కార్యాలయంలో అధికారులు, సిబ్బంది అవినీతిపై ఏడిఈ విజయ్‌కుమార్‌రెడ్డిని వివరణ కోరగా ప్రజలకు అవినీతికి దూరంగా సక్రమంగా సేవలు అందించాలని తమ సిబ్బందికి తరచుగా జరిగే సమావేశాల్లో సూచిస్తున్నామని తెలిపారు. ఏఈ బలరాంనాయక్, లైన్ఇన్‌స్పెక్టర్ హేమంత్‌నాయక్, మహేశ్‌లపై విచారణ రాత్రంతా కొనసాగిందని ఉదయమే ఏసీబీ కోర్టుకు రిమాండ్ చేశారని తెలిపారు. పై అధికారుల ఆదేశాల మేరకు నూతన ఏఈని నియమించే అవకాశం ఉందని ఆయన తెలిపారు. కొందరు సిబ్బంది తమ వ్యక్తిగత అవసరాల కోసం డబ్బులు వసూలు చేస్తుండవచ్చని ఏడీఈ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.

## ఈవీఎంలు ట్యాంపరింగ్ చేయబడవు

### జిల్లా ఎన్నికల అధికారి ప్రతీక్‌జైన్

**వికారాబాద్,నవంబర్ 27, ప్రభాతవార్త:** ఎన్నికలలో వినియోగించే ఎల్రక్టానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈ.వి.ఎం.)లు ట్యాంపరింగ్ చేయబడవని సుప్రీం కోర్టు వ్యాఖ్యానించిందని, జిల్లా ఎన్నికల అధికారి, వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్ స్పష్టం చేశారు. ఈ విషయమై బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారత ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ విధానాన్ని మళ్లీ ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన ప్రజాహిత వ్యాజ్యాన్ని దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు కొట్టి వేసిందని గుర్తు చేశారు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిన సందర్భంగా చీఫ్ ఎలక్షన్ ఆఫీస్ నుంచి ఈవీఎం లపై స్పష్టతనిస్తూ ఆదేశాలు జారీ చేసిందన్నారు. ఈవీఎం లపై ప్రజలు ఎలాంటి అనుమానాలు చెందవద్దని వెల్లడించారు. ఈవీఎంలను రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు సరఫరా చేసుకుని వినియోగిస్తారని పేర్కొన్నారు. అవసరమైతే ఇతర రాష్ట్రాల్లో ఎన్నికలు జరిగినా అక్కడకు కూడా పంపడం జరుగుతుందన్నారు. అత్యధిక జనాబా కలిగిన భారతదేశంలో ఈవీఎం ల పాత్ర ఎంతో కీలకమైందని తెలిపారు. ఈవీఎంల ద్వారా ఎన్నికలు నిర్వహిస్తే త్వరగా కౌటింగ్ ఫలితాలు వెల్లడించవచ్చని అభిప్రాయపడ్డారు. ఈవీఎం లు ఎన్నికల పోలింగ్ రోజు ఉదయం 45 నిమిషాల ముందు ఈవీఎం లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్ల సమక్షంలో తనిఖీ చేసి మాక్ పోలింగ్ నిర్వహిస్తామని గుర్తు చేశారు. ఎన్నికల కౌంటింగ్ రోజు కూడా ఏవైన 5 ఈవీఎం లను పోటీ అభ్యర్థుల ముందే తనిఖీ చేసి ఫలితాల సరళిని పరీక్షిస్తామని తెలిపారు. ఏవైన అభ్యంతరాలు ఉంటే అప్పుడే అభ్యర్థులు ఎన్నికల అధికారుల దృష్టికి తీసుకువస్తారని అన్నారు. ఈవీఎం యంత్రాలకు రేడియేషన్, ఇతర సిగ్నల్ వ్యవస్థ ఉండదని, అందువల్ల ట్యాంపరింగ్ చేసే అవకాశం ఉండదని స్పష్టం చేశారు. ఎన్నికల కమీషన్ నిబంధనల మేరకు ఎన్నికలను ఈవీఎం యంత్రాలతో పారదర్శకంగా నిర్వహించడం జరుగుతుందని, ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహలకు గురికావద్దని అన్నారు.

### జిల్లాలో విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెడతాం...

ఈవీఎం ల వినియోగంపై స్పష్టత ఇచ్చిన అనంతరం జిల్లాలోని పలు సమస్యలపై, చేపడుతున్న అభివృద్ధి కార్యచరణలపై జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో ముచ్చటించారు. జిల్లాలో ముఖ్యంగా విద్యా, వైద్యం పై ప్రత్యేక దృష్టి సారిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. విద్యాభివృద్ధి జరిగితేనే భావి తరాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. దీనిలో భాగంగా వారంలో ఒక రోజు ప్రభుత్వ స్కూళ్లను ఓ శాఖ అధికారి సందర్శించి అక్కడి వసతులు, సమస్యలు తెలుసుకోనున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు సందర్శనకు వెళ్ళిన అధికారి మధ్యాహ్నం భోజనం సైతం చేయాలని అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ చేయనున్నట్లు తెలిపారు. ఇలా అధికారులు పాఠశాలలను సందర్శించడం వల్ల పాఠశాల భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించడంతో పాటు విద్యార్థులకు మంచి విద్యను బోధించే అవకాశం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతుల కల్పనకు నిధులు కూడా మంజూరయ్యాయని పేర్కొన్నారు. పాఠశాలల్లో కంప్యూటర్ విద్య కోసం 176 కంప్యూటర్లు, 19 ప్రొజెక్టర్‌లు ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేలా పీహెచ్‌సీ లపై ప్రత్యేక దృష్టి పెడతామని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ ఉన్నారు.

## కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు సృష్టించొద్దు

### జిల్లా కలెక్టర్ ప్రతీక్‌జైన్




ధాన్యం కొనుగోలు కేంద్రం ఎ పర్శిలిస్తున్న కలెక్టర్

**బొంరాస్‌పేట్,నవంబర్ 27,ప్రభాతవార్త:** వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతిక్‌జైన్ బొంరాస్ పేట్ మండలం మెట్లకుంట, బొంరాస్ పేట్ మండల కేంద్రంలో సన్న,దొడ్డు రకం ధ్యానం కొనుగోలు కేంద్రాలను పర్శిలించారు. బురాన్‌పూర్ గ్రామంలో పిఎసిఎస్ సెంటర్, తుంకి మెట్ల రైతు వేదిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సన్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. రైతుల నుండి ఇప్పటివరకు సేకరించిన ధాన్యం నిల్వల గురించి కేంద్రాల నిర్వాహకులను వివరాలు అడిగి వివరాలు తెలుసుకున్నారు. రైతుల సౌకర్యార్థం కేంద్రంలో అందుబాటులో ఉంచిన సదుపాయాలను పరిశీలించారు. కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అన్ని సదుపాయాలను అందుబాటులో ఉంచాలని, ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ పూర్తి స్థాయి లక్ష్యానికి అనుగుణంగా సాఫీగా సాగేలా కృషి చేయాలని అన్నారు. రైతులు ధాన్యం తెచ్చిన వెంటనే తూకం వేయించి, లారీలలో లోడ్ చేసి నిర్దేశిత రైస్ మిల్లులకు పంపించాలని, మిల్లుల వద్ద ధాన్యం అన్ లోడింగ్ వెంట వెంటనే జరిగేలా పర్యవేక్షణ జరపాలన్నారు. వరి కొ ్గోలు పూర్తి అయిన తక్షణమే డేటా ఎంట్రీ పూర్తి చేసి రైతుల ఖాతాలోకి బోనస్ తో కలిపి డబ్బులు జమ అయ్యేలా చూడాలన్నారు. మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో కొనసాగుతున్న సర్వే డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. డేటా ఆపరేటర్లు తప్పులు లేకుండా ఎంట్రీ చేయాలని సూచించారు. డేటా ఎంట్రీ చేసేటప్పుడు ఎన్యూమరేటర్ తప్పని సరిగా దగ్గర ఉండి నమోదు చేయించాలని అన్నారు. అనంతరం తుంకి మెట్ల ప్రాథమిక పాఠశాలను పరిశీలించి పాఠశాలలో మధ్యాహ్నం భోజన పథకంను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. ప్రాథమిక పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. మధ్యాహ్నం భోజన పథకంలో వండిన వంటను పరిశీలించారు. మంచిగా వున్నాయని, రోజు ఇదే విధంగా ఉండాలని సంబంధిత అధికారులకు తెలిపారు. విద్యార్థులతో పాటు కలెక్టర్ భోజనం చేశారు. భోజనం ఎలా ఉందని విద్యార్థులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సివిల్ సప్లై అధికారి మోహన్ బాబు, తహసీల్దార్ పద్మావతి, ఎంపీడీఓ వెంకన్‌గౌడ్, ఎంపీఓ, వ్యవసాయ అధికారులు, సెంటర్ నిర్వాహకులు, రైతులు. సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## డైల్ 100 కాల్స్‌ను నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

### జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** డైల్ 100 కాల్స్ పై నిర్లక్ష్యం చేస్తే కఠినమైనా చర్యలు తీసుకోనున్నట్లు జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి హెచ్చరించారు. బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలీస్ అధికారులు పెండింగ్ కేసులను వెంటనే పూర్తి చేయాలని, కేసులను ఎప్పటికప్పుడు ఆన్లైన్ నందు నమోదు చేయాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవాలన్నారు. ప్రజలకు పోలీస్ అధికారులు ఎల్లప్పుడు అందుబాటులో ఉండాలని, సీసీటీవీ ల పైన ప్రజలలో అవగాహనా పెంచి, సీసీటీవీ ల ఏర్పాటుకు కృషి చేయాలని అన్నారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ ల పైన ప్రత్యేక నిఘా పెట్టిలని తెలిపారు. డైల్ 100 ద్వారా వచ్చే పిర్యాదుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. వర్టికల్స్ పైన ప్రత్యేక దృష్టి పెట్టాలాని, పోలీస్ వాహనాలను ఎప్పటికప్పుడు సర్వీసింగ్‌లు చేసి మంచి కండిషన్ లో పెట్టుకోవాలని సూచించారు. అనంతరం జిల్లా కేసులకు సంబంధించిన ఫైల్స్ పరిశీలించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, పరిగి, వికారాబాద్, తాండూర్ డీఎస్పీ లు, సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.

## రైతుకు ఏ కష్టం రాకుండా చూడండి

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**షాద్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త :** రైతుకు ఏకష్టం రాకుండా అన్నివేళలా షాద్‌నగర్ మార్కెట్ కమిటీ అందుబాటులో ఉండాలని షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వరంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ నూతన వ్యవసాయ పాలకవర్గానికి దిశానిర్దేశం చేశారు. బుధవారం షాద్‌నగర్ మార్కెట్ యార్డులో ప్రభుత్వం ఏర్పాటు చేసిన షాద్‌నగర్ వ్యవసాయ షాద్‌నగర్ నూతన మార్కెట్ కమిటీ ప్రమాణస్వీకారోత్స వానికి ఎమ్మెల్యే శంకర్, మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే శంకర్ ప్రసంగించారు. చైర్ పర్సన్‌గా సులోచన కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్‌గా మహ్మద్ అలీఖాన్ బ ాబర్‌లను పార్టీ శ్రేణులు నిర్ణయించి పదవులు కట్టబెట్టారని అన్నారు. సమన్వయ కమిటీలో మాజీ ఎమ్మెల్యేలు ప్రతాప్‌రెడ్డి, బీష్వకిష్టయ్య, శ్యాంసుందర్ రెడ్డి, విశాల, వెంకట్‌రాంరెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, ఆయా మండలాల పార్టీ అధ్యక్షులు, ఇతర ముఖ్య నాయకులు నూతన కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ పార్టీకి ఎంతో విశ్వాసంతో సేవలందించిన కృష్ణారెడ్డి, మహ్మద్ అలీఖాన్ బాబర్ కుటుంబాలకు పార్టీ మంచి గుర్తింపును ఇచ్చిందన్నారు. నిత్యం రైతులకు మార్కెట్ యార్డులో అందుబాటులో పాలకవర్గం ఉండాలన్నారు. మార్కెట్‌లో దళారీల వ్యవస్థను నిర్మూలించాలని, రైతు నుండి మొదలుకొని హమాలీలు, దడువాయిల ప్రయోజనాలను కాపాడుతోందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 22 మంది రైతులకు 18 వేల కోట్లు రుణమాఫీ చేశారని, తన నియోజకవర్గంలనే 24వేల మంది రైతులకు 180 కోట్ల రూపాయలు రుణమాఫీ రూపంలో ఉందాయని గుర్తు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధికారం శాశ్వతం కాదని, అది ఎవరి సొత్తూ కాదని ఎమ్మెల్యేగా తనకు అవకాశం రావడం అదృష్టమని అన్నారు. ఎమ్మెల్యే అయ్యాక చాలామంది సంపాదన మోజులో ప్రజలను పట్టించుకోరని, సమాజంలో దోచుకొని దాచుకుంటారని తానుమాత్రం అలాంటి జీవితాన్ని అనుభవించనని అన్నారు. ఒక్కసారి ఎమ్మెల్యేగా పనిచేస్తే కోట్లాది రూపాయలు గడిస్తారని, విలువైన జీవితాలను ప్రజలకు దూరంగా అనుభవిస్తారని, తనకు అలాంటి జీవితం అవసరం లేదని అన్నారు. ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే వారి శపనార్థాలు తగులుతాయని అన్నారు. తాను సంపాదించిన సంపాదనలో ఎక్కువ మొత్తం సమాజానికే ఉపయోగిస్తానని అన్నారు. ఎమ్మెల్యే అయినందుకు తన పేరు చిరస్థాయిగా నిలిచే పనులు చేస్తానని, అందుకే ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణం కోసం ముందడుగు వేశానన్నారు. నూతన కమిటీకి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని, ప్రభుత్వానికి ఈ ప్రాంతానికి కమిటీ మంచిపేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, బీష్వ కిష్టయ్య, చైర్ పర్సన్ సులోచన రెడ్డి, వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డి, మహిళా నాయకురాలు రమాదేవి తదితరులు పాల్గొన్నారు.



ప్రమాణస్వీకారోత్స వ సభలో ఎమ్మెల్యే శంకర్

## వసతిగృహాలు, పాఠశాలల్లో వైద్య శిబిబిరాలు నిర్వహించాలి : కలెక్టర్



వైద్యాధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ప్రతీక్‌జైన్

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** జిల్లాలోని ప్రభుత్వ హాస్టల్స్, స్కూల్స్‌లో వైద్య ఆరోగ్య శిబిరాలు నిర్వహించి విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు చేయాలనీ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖా కార్యాలయాన్ని పరిశీలించారు. వైద్య అధికారులతో మాట్లాడుతూ, శీతా కాలంలో వచ్చే వ్యాదులపై హాస్టల్ సిబ్బందికి, విద్యార్థులకు తగిన అవగాహన కల్పిస్తూ ప్రభుత్వ హాస్టల్స్, పాటశాలలో విద్యార్థులు ఆరోగ్య స్టితి గతులను పరిశీలించాలన్నారు. అవసరమైతే వారికీ చికితకసనిస్తూ అవగాహనా కలిపించాలని అన్నారు. మందులు అందుబాటులో ఉంచాలని, జిల్లాలో ఉండే అన్ని స్కూల్స్ లో ఉండే విద్యార్థులకు శీతాకాలం దగ్గు, జలుబు, జ్వరము వచ్చే అవకాశమున్నందున, విద్యార్థులకు ఆరోగ్య టెస్ట్‌లు చేయాలనీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య వైద్యాదికారి వెంకటరవణ, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ జీవరాజు తదితరులు ఉన్నారు.



పౌల్ట్రీ రైతులనుద్దేశించి మాట్లాడుతున్న మంత్రి తుమ్మల

## పౌల్ట్రీ రైతుల పన్ను బకాయిలు లేకుండా చేస్తాం

### బివిరావ్‌నగర్ పౌల్ట్రీని సందర్శించిన మంత్రి తుమ్మల

**షాద్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త :** షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని పౌల్ట్రీ పరిశ్రమకు సంబంధించిన పన్నుల బకాయిలను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు స్పష్టం చేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని చటాన్‌పల్లిలో గల బీవీరావు నగర్ పౌల్ట్రీ ప్రాంతాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యేలు చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, బీష్వ కిష్టయ్య, సీనియర్ నేత తాంద్ర కాశీనాథ్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ తదితరులు సందర్శించారు. ఈ సందర్భంగా బీవీరావు నగర్ పౌల్ట్రీ రైతులు, స్థానికులు బండ్ల శివబాబు, రవి, శ్రీను, సందీప్, కాప రామారావు, మదమంచి ఆనంద్ రావు, మాకినేని వెంకట నారాయణ, అర్జున్ రెడ్డి, మల్లేశ్వరరావు, మన్నవ సాంబశివరావు, నువ్వుల శ్రీనివాసరావు, గూదె వసంతరావు, బొల్లినేని కోటేశ్వరరావు, నాగమల్లేశ్వరరావు, నసీరుద్దిన్, శ్రవన్, మన్నవ హనుమంతరావు, తదితరులు మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌లను సన్మానించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రి తదితర అతిథుల కోసం భోజన సదుపాయం ఏర్పాటు చేశారు. అనంతరం మంత్రి తుమ్మల మీడియాతో మాట్లాడుతూ పౌల్ట్రీ పరిశ్రమపై ఆధారపడి జీవిస్తున్న రైతులకు ఎలాంటి నష్టం కల్పించకుండా వారికి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. స్థానిక రైతులు గతంలో కూడా పైల్ట్రీ పరిశ్రమ పన్నుల సమస్యను తన దృష్టికి తీసుకువచ్చారని గుర్తుచేశారు. గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాలు తాను కొనసాగలేదని, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్నప్పుడు కూడా ఇదే సమస్య తన దృష్టికి వచ్చిందని మంత్రి వివరించారు. ఈ సమస్యను తీర్చేందుకు రైతుల బకాయిలు ఎత్తివేసే దిశగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు. కార్యక్రమానికి ముందు మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే శంకర్, స్థానికులు ఘనంగా నివాళులర్పించారు.



సీఎం సహాయనిధి చెక్కులను అంధిస్తున్న భీంభరత్

## సీఎం సహాయనిధి అపన్నహస్తం : భీంభరత్

**నవాబుపేట నవంబర్ 27,ప్రభాతవార్త :** ప్రభుత్వం అంధిస్తోన్న సీఎం సహాయనిధి ఆపదలో ఆదుకునే అపన్న హస్తమని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిది 3.40.500 లక్షల రూపాయల విలువగల చెక్కులను అందజేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పేదలు అనివార్య కారణాలతో ఆసుపత్రుల్లో చికుత్స కోసం వ్యచ్చించిన ఖర్చు భారంగా మారి ఇబ్బందులకు గురవుతారని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ నిధులు ఎంతగానో ఉపమోగపడతాయని ఆయన అన్నారు. హర్హులైనా ప్రతి ఒక్కరికి ఈ నిధులను ప్రభుత్వం అందిస్తోందని చెప్పారు. ప్రభుత్వం పేదల పక్షపాతిగా సంక్షేమ కార్యాక్రమాలకు పేద్దపీటవేసి వారి అభివృద్ధికి తగిన ప్రణాళికలు రూపోందిస్తున్నట్లు తెలిపారు. ప్రజలందలరు పూర్తి బరోసాతో ఉన్నారని వారి అభివృద్ధి ప్రభుత్వం కృషిచేస్తోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మేడిపల్లి వెంకటయ్య, బీబ్లాక్ అధ్యక్షుడు పోలీసు మధుసూధన్‌రెడ్డి, అధికార ప్రతినిధిలు సామ వెంకట్‌రెడ్డి, మర్పల్లి యాదగిరి, మహిళ నాయకురాలు దివిటి ప్రభావతి, సీనీయర్ నాయకులు మహిందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, ఇక్బాల్, ప్రభాకర్‌రెడ్డి, దాన నర్సింలు, ఎజాస్, నర్సింహరెడ్డి, బందయ్యగౌడ్, శేఖర్, మంజుల, తదితరులు పాల్గోన్నారు.

## మధ్యాహ్న భోజనంలో నాణ్యత పాటించాలి : ఎంపిడిఒ



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఎంపీడీవో అనురాధ

**నవాబుపేట నవంబర్ 27,ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఆయా పాఠశాలల్లో విద్యార్థులను ప్రతిరోజు అంధిస్తున్న మధ్యాహ్న భోజనంలో నిర్వాహకులు విధిగా నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో అనురాధ సూచించారు. బుధవారం ఆమె సినీయర్ అసిస్టేంట్ అకయ్‌కుమార్‌తో కలిసి మండల పరిధిలోని యావపూర్ గ్రామం ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం రేపటి భవిష్యత్తని ఈ నేపథ్యంలో మెను ప్రకారం నాణ్యమైన ఆహారాన్ని అంధించాని అన్నారు. లేనిపక్షంలో చర్యలు తప్పవని హెచ్చరించారు. మండలంలోని ఆయా పాఠశాలలను ఆకస్మీకంగా తనిఖీ చేస్తామని జాగ్రతగా వ్యవహరించాలని ఆమె అన్నారు. అదే విధంగా ఉపాద్యాయులు కూడా సమయపాలన పాటించాలని విద్యార్థుల తల్లితండ్రుల నుండి ఫిర్యాదులు రాకుండా చూడాలని చెప్పారు. అంకిత భావంతో విద్యానంధించాలని సూచించారు. ఏలాంటి ఫిర్యాదు అంధినా పై అధికారున దృష్టికి తీసుకు వస్తామని తెలిపారు. సమీష్టికృషితో పని చేయాలని అన్నారు.

## అయ్యప్ప దేవాలయ నిర్మాణానికి విరాళం అందజేత



ఆలయనిర్మాణానికి డబ్బులు అందజేస్తున్న జటావత్ లక్ష్మణ్ నాయక్ దంపతులు

**నందిగామ నవంబర్ 27 ప్రభాతవార్త** నందిగామ మండల కేంద్రంలో నూతనంగా పునర్మిస్తున్న శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ నిర్మాణానికి బుధవారం నందిగామ మండలం తాటిగడ్డ తండాకు చెందిన జటావత్ లక్ష్మనాయక్ మాధవి దంపతులు తమ పెళ్ళిరోజు సందర్బంగా ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురు స్వామి శ్రీశ్రీశ్రీ గిరీష్ నాయర్ కు రూ.25 వెలుఅందజేశారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు లక్ష్మయ్య యాదవ్,దేపల్లె కుమార్ గౌడ్, దేపల్లే అశోక్ గౌడ్, బి సుదర్శన్ గౌడ్, మాజీ సర్పంచ్ రామన్న, కాంగ్రెస్ నేత జిల్లెల్ల బాల్ రెడ్డి, బి జంగయ్యగౌడ్, శ్రీకాంత్ గౌడ్, నవపేట్.శేఖర్ గౌడ్, ఎక్కిరాల నరసింహులు గౌడ్,వెంకటేశ్వర్‌రావు, హనుమంతునాయక్ స్వామి ఉన్నారు.

## విద్యారంగ సమస్యలపై ఏబివిపి ఏనలేని ఉద్యమాలు చేస్తుంది



**తలకొండపల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త** ఏబివిపి తలకొండపల్లి ఏబివిపి శాఖ ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని మండల స్థాయి క్రీడోత్స వాలు జ్ఞానం, శీలం, ఏకత, అను లక్షణాలతో ఏబివిపి విద్యారంగ సమస్యలపై ఏనలేని ఉద్యమాలు చేస్తుంది. అందులో బాగంగా ఏబివిపి తలకొండప ల్లి మండల శాఖ ఆధ్వర్యంలో హైస్కూల్ విద్యార్థిని, విద్యార్థులకు మండల స్థాయి క్రీడోత్స వాలను నిర్వహించడం ప్రారంభం అయినయి ఈ క్రీడాలలో 12 పాఠశాలల్లో పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులు ఏబీవీపీ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ శ్రీరామ్, పాపిశెట్టి రామన్న మాట్లాడుతూ ఏబీవీపీ విద్యా రంగ సమస్యలపైన పోరాడమే కాకుండా ఈ సమాజం కోసం అనేక ఉద్యమాలు చేసింది అందులో భాగంగానే విద్యార్థుల్లో మంచి క్రీడాకారులను వెలికి తీయాలని ఉద్దేశంతో వివేకానంద జయంతి సంద ర్భంగా నిర్వహించడం జరుగుతుంది క్రీడాకారులు స్నేహపూర్వకంగా ఆటలు ఆడి విజేతలుగా నిలవగలరని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి యంగి రాజు,బిజెవైఎం రాష్ట్ర కోశాధికారి నీలకంటి పాండు గారు, జిల్లా కన్వీనర్ కృష్ణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోరటి భరత్, విజయ్,వెంకటేష్, బాలకృష్ణ, భరత్, బిజెపి మండల అధ్య క్షుడు తిరుమోని రవి,నాయకులు మహేష్,పద్మ అనిల్,శ్రీకాంత్,శివ తదితరులు పాల్గొన్నారు..

### వ్యవసాయ ఉత్పత్తుల అంతర్జాతీయ హక్కులకై ధనుకా బేయర్ ఏజీ భాగస్వామ్యం

ప్రముఖ అగ్రి ఇన్‌ఫుడ్ కంపెనీ ధనుకాఅగ్రిటెక్ లిమిటెడ్ బేయర్ ఏజీతో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఈ భాగస్వామ్యంతో ఇస్రో వాలికార్స్ ట్రియాడిమోనాల్ గ్లోబల్ హక్కుల సంపాదించింది. ఈ సందర్భంగా ధనుక అగ్రిటెక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ హర్ష్ ధనుక మాట్లాడుతూ ఈ ఒప్పదంతో ఆసియా భారతదేశం సహా ఇరవైకిపైగా దేశాల్లో విస్తరించడానికి ప్రణాళికలు రూపొందించామని తెలిపారు.

# అందుబాటులో లేని ఎన్యుమరేటర్లను సస్పెండ్ చేయాలి

## ఇంటింటి సర్వేలో పొరపాట్లు జరిగితే సహించేది లేదు : కలెక్టర్ గౌతమ్



మేడ్చల్‌లోని ఇంటింటి సర్వే వివరాల అప్‌లోడ్ ప్రక్రియను పరిశీలిస్తున్న కలెక్టర్ గౌతమ్

**మేడ్చల్, నవంబర్ 27. ప్రభాతవార్త :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వేలో ఎలాంటి పొరపాటు జరిగినా సహించేది లేదని మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్ అన్నారు. మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని మల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నిర్వహిస్తున్న ఇంటింటి సర్వే వివరాల ఆన్‌లైన్ అప్‌లోడింగ్ ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ ప్రక్రియలో ఎన్యుమరేటర్లు లేకుండా సర్వే వివరాలను అప్‌లోడ్ చేస్తున్న ఆపరేటర్లను గమినించిన కలెక్టర్ ఎన్యుమరేటర్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అందుబాటులో లేని ఇద్దరు ఎన్యుమరేటర్లను వెంటనే సస్పెండ్ చేయాలని మేడ్చల్ మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ఎలాంటి పొరపాటును కూడ సహించేది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల ఏ మాత్రం నిర్లక్ష్యం వహించినా చర్యలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో వివరాలను అప్‌లోడ్ చేయడం వరకే ఆపరేటర్ల బాధ్యత అని, ఎలాంటి తప్పులు జరిగినా ఎన్యుమరేటర్లు, సూపర్‌వైజర్లదే పూర్తి బాధ్యతని తెలిపారు. ఎన్యుమరేటర్లు పక్కన ఉన్నంత వరకే ఆపరేటర్లు సర్వే వివరాలను అప్‌లోడ్ చేయాలని సూచించారు. సమయం వృదా కాకుండా ఆపరేటర్లు, ఎన్యుమరేటర్లు ఒకే సమయంలో భోజనం చేయాలని, ఎన్యుమరేటర్లు, ఆపరేటర్ల పనితీరును దగ్గరుండి సూపర్‌వైజర్లు పర్యవేక్షించాలని ఆదేశించారు. సర్వే వివరాలను తప్పులు లేకుండా నిర్ధేశిత సమయంలో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలిన ఆదేశాలిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ తహసీల్దార్ శైలజ, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, ఎంపిడిఓ తదితర అధికారులు పాల్గొన్నారు.

### ఐటిఐని సందర్శించిన కలెక్టర్

మేడ్చల్ పట్టణంలోని ఐటిఐని మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ సందర్శించి ఐటిఐలో నిర్మిస్తున్న అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనులను త్వరితగతిన పనులు చేపట్టి నిర్ణీత గుడువులోగ పూర్తి చేయాలని ఛీఫ్ ఇంజనీర్‌ను ఆదేశించారు. మిగిలిన పనులు పూర్తి అవ్వడానికి ఇంకా ఎంత సమయం పడుతుందని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రైనింగ్ సెంటర్‌లో ట్రేడింగ్ విభాగాలకు గదులను నిర్మించి మిషినరీ స్థాపించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఇంజనీర్ శ్యాంసుందర్, అధికారులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదుకు నేడే లాస్ట్ డే

### దౌల్తాబాద్ తహశీల్దార్ గాయత్రి

**దౌల్తాబాద్,నవంబర్ 27 ప్రభాతవార్త;** దౌల్తాబాద్ మండలంలోని 33 గ్రామాలకు సంబంధించిన 18 సంవత్సరాలు పైబడిన వారికి ఓటరు నమోదు ఈరోజే చివరి అవకాశమని మండల తహశీల్దార్ గాయత్రి ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సంధర్భంగా తహశీల్దార్ విలేకరులతో మాట్లాడు తూ... మండలంలో మరియు ఆయా గ్రామాల్లో ఇప్పటిదాకా ఫామ్ 0.6,ఫామ్ 08లో మార్పులు,చేర్పులు ఉంటే వెంటనే బీఎల్ఓలకు సంప్రదించాలని ఆమె కోరారు.ప్రజలు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఈ సంధర్భంగా సూచించారు.

## డిసెంబర్ 2న గట్టుమైసమ్మగుట్ట ఆలయ టెండర్ల బహిరంగ వేలం

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** డిసెంబర్ 2న ఘట్‌కేసర్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానంలో టెంకాయలు, పూజాసామాగ్రీ సరఫరా హక్కులకు బహిరంగ వేలం వేయనున్నట్లు దేవస్థానం కార్యనిర్వహణాధికారిణి ఎల్.భాగ్యలక్ష్మి బుధవారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపల్ శ్రీగట్టుమైసమ్మగుట్ట దేవస్థానం మండపంలో సోమవారం ఉదయం 11 గంటలకు దేవాదాయ-ధర్మాదాయశాఖ నియమ నిబంధనలను అనుసరించి నిర్వహించే వేలంలో ఆసక్తి కల్గిన వారు పాల్గొనాలని కోరారు. కొబ్బరికాయలు, పూజాసామాగ్రీ టెండర్ కాలపరిమితి 1 జనవరి 2025 నుంచి 31 డిసెంబర్ 2025 వరకు ఉంటుందని దీనికి రూ.10,000లు ధరావత్తు చెల్లించాలని తెలిపారు. దేవాలయ ఉద్యోగులు, ఆలయానికి బకాయిపడిన వారు వేలంలో పాల్గొనుటకు అనర్హులని, వేలంలో పాల్గొనే వారు ముందుగా దేవస్థానంలో ధరావత్తు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ధరావత్తు చెల్లించని వ్యక్తి వేలంలో ప్రత్యేక్షంగా గాని పరోక్షంగా గాని పాల్గొనే అవకాశం ఉండదని, హెచ్చుపాటదారుని వేలం పాట దేవాదాయశాఖ ఆమోదం మేరకు ఉంటుందన్నారు. వేలం పాట అయిన వెంటనే హెచ్చుపాటదారుడు వేలం సొమ్ము సగం వెంటనే చెల్లించాలని మిగతా సొమ్ము 2 రోజులలోపు చెల్లించాలని పేర్కొన్నారు. దేవస్థానం నిర్దేశించిన స్థలంలోనే సదరు దుకాణం నిర్వహించాలని, ఏడాది కాలపరిమితి ముగిసిన తర్వాత దుకాణాలను ఖాళీ చేసి దేవస్థానంకు అప్పగించాలని పేర్కొన్నారు. సమయానుకూలంగా షరతులు మార్చుటకు, ఎలాంటి కారణం చూపకుండానే వేలం పాటను నిలుపుదల, వాయిదా వేయడానికి దేవస్థానంకు సంపూర్ణ అధికారం ఉందని ఈఓ భాగ్యలక్ష్మి స్పష్టం చేశారు.


## నీటి కోసం గురుకుల విద్యార్థుల తిప్పలు



బకెట్లలో నీటిని తీసుకువెళ్తున్న గురుకుల విద్యార్థులు

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** ప్రభుత్వ గురుకులాలలో చదువుతున్న విద్యార్థులకు నీటి కోసం తిప్పలు తప్పడం లేదు. ప్రైవేటుకు దీటుగా సర్కారు గురుకులాలలో విద్యార్థులకు అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్యాభోధన అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నా ఆచరణలో సక్రమంగా అమలు కావడం లేదని విమర్శలు వస్తున్నాయి. గురుకుల పాఠశాలలో తమ పిల్లలకు సీటు దొరికిందని ఒక వైపు తల్లిదండ్రులు సంబపడుతుండగా గురుకుల్‌లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ ఘణాపూర్ రోడ్డు లోని జ్యోతిబాపూలే బాలుర బీసీ గురుకుల్ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు నీటి కోసం తరచుగా ఇబ్బందులు ఎదుర్కొంటునా న్నరు. గురుకుల్ పాఠశాలలో కరెంట్ లేని సమయంలో నీటి వసతి లేక అవస్థలు పడుతున్నారు. గురుకుల్‌లో వందల మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా అధికారులు నీటి నిల్వను చేయకపోవడంతో నీటి కొరత ఏర్పడి స్నానాలకు, మరుగుదొడ్ల నిర్వహణకు తిప్పలు పడుతున్నారు. గురుకుల్ సమీపంలోని వ్యవసాయ బోరు బావి వద్ద విద్యార్థులు బకెట్లు తీసుకోని వెళ్లి నీటిని తీసుకొని గురుకుల్‌కు వెళ్తున్నారు. నీటి సమస్యపై నిర్వహకులకు పలుసార్లు మొరపెట్టుకున్నా సమస్య పరిష్కారం కావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు.

## మధ్యాహ్న భోజనం పరిశీలించిన ప్రత్యేక అధికారి



వంటలను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి జ్ఞానేశ్వర్

**దుద్యాల్, నవంబర్ 27, ప్రభాతవార్త:** దుద్యాల్ మండలంలోని హస్నాబాద్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం మధ్యాహ్న భోజనాన్ని మండల ప్రత్యేక అధికారి జ్ఞానేశ్వర్ పరిశీలించారు. మధ్యాహ్న భోజన వంటకాలలో నాణ్యత పాటించాలని అన్నారు. వంటగది, పరిసరాలలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. భోజన సామాగ్రి, పాత్రలు శుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా, లేదా.. అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రత్యేక అధికారి ఉషశ్రీ, పంచాయతీ సెక్రటరీ కృష్ణవేణి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నర్సింలు, సిఆర్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



పూర్ణాహుతిని సమర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు

## వైభవంగా శ్రీ వెంకటేశ్వర స్వామి పవిత్రోత్సవాలు

### మాజీ ఎమ్మెల్యే బక్కని ఆధ్వర్యంలో పూర్ణాహుతి

**షాద్‌నగర్, నవంబరు 27 (ప్రభాతవార్త) :** కలియుగ వైకుంఠం జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వార్షిక పవిత్రోత్స వాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. మూడు రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాల్లో భాగంగా మూడవ రోజైన బుధవారం పూర్ణాహుతి పుష్పయోగం కార్యక్రమా లు వైభవంగా జరుగుతున్నాయి. మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆధ్వర్యంలో జరుగుతున్న పూజాది యజ్ఞ కార్యక్రమాలకు ప్రముఖులు, భక్తులు పెద్దఎత్తున హాజరయ్యారు. పరిమళ, సువాసనలు వెదజల్లే సుగంధ ద్రవ్యాలతో శ్రీదేవి, భూదేవి సమేత వెంకన్న స్వామికి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఈ సేవలో ప్రముఖులు పలబట్ల బాల్‌రాజ్, సాయిశ్వర్ రెడ్డి, కౌన్సిలర్ ప్రతాప్ రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఒగ్గు కిశోర్, జర్నలిస్టు కేపీ, మాజీ ఎంపీటీసీ భార్గవ్ కుమార్ రెడ్డి, రాజశేఖర్ గౌడ్,కిషన్, భూపాల్, భక్తులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### -జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి డి.బి.శీతల్



బాల్య వివాహాల నిర్మూళపై అవగాహన కల్పిస్తున్న న్యాయమూర్తి డి.బి.శీతల్

**వికారాబాద్ రూరల్,నవంబర్ 27, ప్రభాతవార్త:** బాల్య వివాహాల నిర్మూళనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి డి.బి.శీతల్ అన్నారు. బుధవారం వికారాబాద్ పట్టణం అనంతగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాల నిర్మూళనపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి డి.బి.శీతల్ మాట్లాడుతూ, బాల్యవివాహ నిర్మూలనకు చేయవలసిన విధివిధానాలను గురించి, బాల్య వివాహాలు జరిపించిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలపై విద్యార్థులకు తెలియజేశారు. బాల్య వివాహాలు జరుగుతుంటే ఏమాత్రము పట్టనట్లు ప్రేక్షక పాత్ర వహించకుండా మన వంతు ప్రయత్నం చేయాలని అన్నారు. బాల్య వివా హం జరుగుతున్న తెలిసినా వెంటనే పోలీసులకి ఫిర్యాదు చెయాలని సూచించారు. వివాహము చేసేందుకు ప్రయత్నిస్తున్నవారికి సరైన అవగాహన కల్పించి వివాహం జరుగకుండా చూడాలన్నారు. బాల్యవివా హాలు జరిపించిన తర్వాత ఆ దంపతులకు కలిగే అనర్థాలు, వాటివల్ల కలిగే నష్టాల గురించి తెలియని వారికి వివరించాలని తెలిపారు. బాల్యవివాహాలు మన పరిధిలోనే కాకుండా ఇతర ప్రదేశాలలోకి వెళ్లి వివాహాలు జరిపించిన, అక్కడ కూడా వెళ్ళి బాల్యవివాహాలను ఆపి వారి తల్లిదండ్రులకు, బంధు మిత్రులకు అవగాహన కల్పించి, సంబంధిత అధికారులకు సమాచారము ఇచ్చి వారికి సహకరించాలి అన్నారు. బాల్యవివాహాల నిర్మూలనలో అందరు పాలుపంచుకోవాలని పిలుపుని చ్చారు. అదేవిధంగా బాల్యవివాహాల నిర్మూలనకు పాటుపడతామని విద్యా ర్థులు, అధ్యాపకుల చేత అక్కడికి విచ్చేసిన ప్రజల చేత ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ న్యాయవాదులు రాము, వెంకటేశ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : అదనపు కలెక్టర్



**దోమ.నవంబర్ 27 ప్రభాతవార్త.** ప్రభుత్వ పాఠశాలలో చదివె విద్యార్థులకు మద్యాహ్నబోజనం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని వికారాబాద్‌జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు.బుదవారం నాడు దోమ మండల పరిదిలోని ఉట్‌పల్లి పాఠశాలను ఆకస్మింకంగా పరిశీలించారు. ఈ సందర్బముగ పాఠశాలలోని వంటగదులను,బోజనంనకు అందిస్తున్న బియ్యాన్ని, ఇతర వస్తువులను, పరిశీలించారు.చదువు,బోజనం ఎలా ఉందని, విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఆహారం విషయంలో ఎలాంటి నిర్ల క్ష్యం చేయరాదని,విద్యార్థులు అనారోగ్యంపాలు అయ్యె అవకాశం ఉందని ఉపాద్యాయులను బోజన నిర్వహాకులను ఆదేశించారు. ఈ కార్యక్రమములో ఆర్‌డివో వాసుచంద్ర,ప్రదానోప్యాద్యా యులు ఎల్లయ్య, సంబందిత అదికారులు పాల్గోన్నారు.



## డైరెక్టర్‌గా నియమితులైన మల్లేష్‌ను సన్మానించిన ఈధులపల్లి సర్పంచ్ పనారి స్వామి

**నందిగామ నవంబర్ 27 ప్రభాతవార్త** షాద్నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా నియమితులైన నందిగామ మండలం అప్పరెడ్డి గూడ గ్రామానికి చెందిన చిన్నంతరగారి మల్లేష్ ను బుధవారం ఈదులపల్లి సర్పంచ్ పనారిస్వామి ఘనంగా సన్మానించారు. పార్టీలో చురుకైన కార్యకర్తగా పనిచేస్తూ పార్టీ బలోపేతంలో తన వంతు కృషి చేసి మంచి గుర్తింపు పొంది, వివాదరహితునిగా పేరొందిన. కాంగ్రెస్ సీనియర్ ను డైరెక్టర్ గా నియమించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా రుక్మిణి పాండురంగస్వామి కల్యాణోత్సవం



రుక్మిణి పాండురంగస్వామి కల్యాణోత్స వ వేడుకల్లో పాల్గొని స్వామివారికి పట్టువస్త్రాలు అందజేస్తున్న చైర్మన్ కొండల్‌రెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, నవంబర్ 27, ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కొర్రెములలోని రుక్మిణి పాండురంగస్వామి కల్యాణోత్స వ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. స్వామి వారి కల్యాణోత్స వం సందర్భంగా మున్సిపల్ చైర్మన్ బి. కొండల్ రెడ్డి పట్టువస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ స్వామి వారి ఆశీస్సులు మున్సిపల్ ప్రజలందరిపై ఉండాలని ప్రార్థించినట్లు తెలిపారు. స్వామి వారి కల్యాణోత్స వ కార్యక్రమంలో పాల్గొనడం తనకు సంతోషనిచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో చైర్మన్‌తో పాటు మాజీ సర్పంచ్ ఓ. వెంకటేశ్ గౌడ్, నాయకులు గంప విశ్వనాథం, చిలుగూరి సత్యనారాయణ, మహేంద్రచారి, విశేంద్రచారి, నరేశ్, శ్రీకాంత్, వాసుదేవ శర్మ, అమర్, సతీశ్ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎనుముల వారి పెళ్లి సందడిలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

**షాద్‌నగర్, నవంబరు 27 ప్రభాతవార్త :** శంషాబాద్ జీయంఆర్ ఎరినాలో జరిగిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోదరుడు జగదీశ్వర్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి, మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్, సీనియర్ నేత కాశీనాథ్ రెడ్డిలు పాల్గొని వధూవరులను ఆశీర్వదిం చారు. అదేవిధంగా షాద్‌నగర్ బీజేపీ నేత, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి వివాహానికి హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## రైతు పండుగ సభకు 1200 మంది రైతులు రాక

### -డీఏఓ ఎన్.మోహన్‌రెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా అమిస్తాపూర్ గ్రామములో రైతు పండుగ జరపబడుతుందని, దీనిలో భాగంగా వికారాబాద్ జిల్లా నుంచి 1200 మంది రైతులు 24 బస్సులలో హాజరుకానున్నట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్.మోహన్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతు రుణమాఫీ కింద మూడు విడతలలో ఇప్పటివరకు 90,618 మంది రైతులకు గాను 751.74 కోట్ల రూపాయలు మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ధాన్యం కొనుగోళ్ళలో భాగంగా 112 దొడ్డు రకం వరి ధాన్యం సేకరణ కేంద్రాల, 19 సన్న రకము వరి ధాన్య సేకరణ కేంద్రాలలో ఇప్పటివరకు జిల్లాలో జిల్లాలో 43189.60 మెట్రిక్ టన్నుల ధాన్యము సేకరించడం జరిగిందని పేర్కొన్నారు.

## ఉపన్యాస పోటీలో విజేతలకు బహుమతుల ప్రదానం




**దోమ.నవంబర్ 27 ప్రభాతవార్త.** రాజ్యాంగ దినోత్స వం సందర్బముగ మంగళవారం నాడు దోమ ప్రభుత్వ జూనియర్ కళాశాల,దోమ కస్తూరిబా గాందీ కళాశాల విద్యార్థులకు ఉపన్యాస పోటిలు నిర్వహించారు.ఉపన్యాస పోటిల్లో గెటిచిన విద్యార్థులకు బుదవారం నాడు కళాశాల ఆవరణలో యంపిడివో మహేశ్‌బాబు బహుమతి ప్రదానం చేశారు.ఈ సందర్బముగ ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపన్యాసాలు,వ్యాసరచన,పాటలుపాడటం, ఆటలు ఆడటంతో పాటు చదువుల్లో రాణించడము కోసం ముందుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఉపన్యాస పోటిల్లో మెదటగా గెలిచిన అనిల్,రెండవ బహుమతి శిరీష,మూడవ బహుమతి వైష్ణవికి వికారాబాద్‌జిల్లా నెహ్రూయువకేంద్రం ఆద్వర్యములో బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమములో కళాశాల ప్రిన్సిపల్ రూపాదేవి,కళాశాల సిబ్బంది,రాములు, గంగంవిద్యారెడ్డి, లక్ష్మయ్య,సువర్ణ,ఈజిఎప్ సిబ్బంది,నర్సిములు, రాములు,యాదయ్య, పాల్గోన్నారు.

## మండల ఫుడ్‌కమిటీ మధ్యాహ్న భోజనం పరిశీలన



**దోమ.నవంబర్ 27 ప్రభాతవార్త.** మండల పరిదిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో మద్యాహ్న బోజనం పరిశీలన చేసెందుకు మండలపుడ్‌కమిటికి ప్రభు త్వం నియమించింది.వికారాబాద్‌జిల్లా కలలెక్టర్ గారి ఆదేశానుసారం త్రిసభ్యకమిటిని ఏర్పాటు చేయగా ఈ కమిటిలో తహాసిల్‌దార్, యంపిడివో, యంయివోలను కమిటి సభ్యులుగా నియమించింది.ఈ సందర్బముగ కమిటి సభ్యులు బుదవారం నాడు తహాసిల్‌దార్ పురుషోత్తం,యంపిడివో మహేశ్‌బాబు, దోమ బాలికల ఉన్నత పాఠశాలను,యంయివో వెంకట్ దాదాపూర్ తాండా ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. పాఠశాలలలోని తరగతి గదులను, వంటగదులను,విద్యార్థులకు అందిస్తున్న బోజనవస్తువులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి బోజనం చేశారు.ఈ కార్యక్రములో డిప్యూటి తహాసిల్‌దార్ నర్సిములు,ప్రదానోపాద్యాయురాలు శ్రీవిద్య, పాల్గోన్నారు.

## శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డిసిపి సిహెచ్ శ్రీనివాస్

**శంకర్‌పల్లి నవంబర్ 27 ప్రభాతవారం** శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను బుధవారం రాజేంద్రనగర్ డిసిపి సిహెచ్ శ్రీనివాస్ తనిఖీ చేశారు. డీసీపీకి నార్సింగి ఏసీపీ రమణ గౌడ్, సీఐ శ్రీనివాస్ గౌడ్ పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికారు. డిసిపి స్టేషన్ పరిసరాలను పరిశీలించి రికార్డు లను తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల వివరాలను అడిగి తెలు సుకున్నారు. డిసిపి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని, గ్రామాల్లో పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. డయల్ 100 ఫిర్యా దులపై వేగంగా స్పందించాలన్నారు. సీసీ కెమెరాల ఆవశ్యకత గురించి ప్రజల కు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. క్రైమ్ ఎస్ఐ సత్యనారా యణ, పోలీసులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి

## ఆలయాలతోనే ఆధ్యాత్మిక శోభ

**మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి**

**షాద్‌నగర్, నవంబరు 27 (ప్రభాతవార్త) :** సమాజంలో ఆలయాలతోనే ఆధ్యాత్మిక శోభ ప్రసరిస్తుందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయ ప్రారంభోత్సవ పూజా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు. ఆలయ ప్రారంభోత్సవం సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి భక్తులకు మూడు రోజుల పాటు అన్నదానాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్సీ నవీన్ కుమార్‌రెడ్డిని అభినందించారు. అనంతరం స్థానిక బీఆర్ఎస్ యువ నాయకుడు గుట్ట రాజు, ఆలయ నిర్వాహకులు ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల నిర్మాణానికి భారీ విరాళం

**రూ.25 లక్షల చెక్కును అందించిన మామిడి యుగంధర్ రెడ్డి**



ఎమ్మెల్యేకు విరాళం చెక్కును అందజేస్తున్న దాత యుగంధర్ రెడ్డి

**షాద్‌నగర్, నవంబరు 27 (ప్రభాతవార్త) :** షాద్‌నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణం కోసం దాతలు భారీ విరాళాలతో ముందుకు వస్తున్నారు. ఇందులో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డిల పిలుపుతో కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యుగంధర్ రెడ్డి రూ.25 లక్షల విరాళాన్ని చెక్కు రూపంలో ఎమ్మెల్యేకు అందజేశారు. కళాశాల భవన నిర్మాణానికి సహకరిస్తున్న దాతలకు వారు ధన్యవాదాలు తెలిపారు.

## వెంకటేశ్వరస్వామి ఆలయంలో మంత్రి తుమ్మల పూజలు

**ఘనంగా స్వాగతం పలికిన మాజీ ఎమ్మెల్యే బక్కని, అర్చకులు**



పూర్ణకుంభంతో స్వాగతం పలుకుతున్న ఆలయ అర్చకులు

**షాద్‌నగర్, నవంబరు 27 (ప్రభాతవార్త) :** రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలోని జానంపేట శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం పవిత్ర ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ఆలయాన్ని సందర్శించారు. స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌తో కలిసి ఆలయానికి చేరుకోగా మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో వారికి ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు స్వామివారిని దర్శించుకున్నారు.

## బాల్య వివాహాలను అరికట్టాలి

**ఎంపీడీఓ రాములు**



బాల్య వివాహాల నిర్మూలపై అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్నా అధికారులు

**కోటపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త :** బాల్యవివాహాలను అరికట్టవలసిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందని ఎంపీడీవో రాములు అన్నారు. బుధవారం బంట్వారం మండల కేంద్రంలో బాల్య వివాహ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని ఆదర్శ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నతనంలో పెళ్లిళ్లు చేయడం వల్ల తల్లి బిడ్డ ఆరోగ్యానికి ముప్పు ఏర్పడుతుందన్నారు. 30. సంవత్సరాలకే ముసలితనం వచ్చే అవకాశం ఉందన్నారు. కుటుంబ బరువు, బాధ్యతలు మోయవలసి వస్తుందన్నారు. తెలిసి తెలియని వయసులో పెళ్లి చేయడం వల్ల అనేక సమస్యలను అధిగమించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారన్నారు. బాలికలకు మంచి విద్యను అందించి ఉన్న తలుగా తీర్చిదిద్దాలని వివరించారు. సరైన అవగాహన లేక పేద మధ్య తరగతి ప్రజలు ఎక్కువగా బాల్య వివాహం వైపు మొగ్గు చూపుతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ధనలక్ష్మి, మండల విద్యా ధికారి వెంకటేశ్వరరావు, ఎంపీఓ నాగరాజు, ఏపీఎం దౌవులయ్య, ప్రిన్సిపల్ బ్యూల, మండల సమైక్య అధ్యక్షురాలు స్వరూప, పంచాయతీ కార్యదర్శి గోపాల్, అంగన్వాడి టీచర్లు అనసూయ, రేణుకా దేవి, నరసమ్మ, పోలీస్ సిబ్బంది అశ్వక్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠకులకు ఇబ్బంది కలగకుండా చూడాలి

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శివానిరెడ్డి**

**చిన్నశంకరంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:** పట్టణంలోని గ్రంథాలయాన్ని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ శివానిరెడ్డి బుధవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. గ్రంథాలయాన్ని పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రంథాలయంలో పాఠకులకు ఏమేమి పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమయ పాలన పాటిం చాలని, పాఠకులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా చూడాలని ఆదేశిం చారు. పుస్తకాలు, నవలలు చదవడం వల్ల మేధా శక్తి పెరుగుతుందని ఆమె అన్నారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారికోసం ప్రత్యేకమైన పుస్తకాల ఏర్పాటుకు కృషి చేస్తున్నట్లు ఆమె తెలిపారు. కార్యక్రమంలో లైబ్రేరియన్‌లు గణేష్, వంశీకృష్ణలు పాల్గొన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ

**గజ్వేల్ టౌన్, నవంబరు 27 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం శ్రీగిరిపల్లి గ్రామానికి చెందిన పాండవుల శ్రీకాంత్‌కు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మంజూరైన రూ.27వేల చెక్కును బుధవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్యే డాక్టర్ యాదవరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు అంతన్నగారి రవీందర్‌రెడ్డి, పాండవుల గణేష్ ఉన్నారు.

# ప్రతిపక్షంలో ఉన్నా.. ప్రజల పక్షానే పనిచేయాలి

**స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయ భేరీ మోగిస్తాం**
**మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్**



కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్

**షాద్‌నగర్, నవంబరు 27 (ప్రభాతవార్త) :** ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల పక్షానే పనిచేయాలని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి కార్యకర్తల, నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతిపక్షంలో ఉన్నా మన ధ్యాసను పర్చిపోయి ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు మనవంతుగా కృషి చేయాలని, ప్రభుత్వ వైఫల్యాలను ఎక్కడికక్కడ ఎండగడుతూ ప్రజల పక్షాన నిలవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తవుతున్నా ప్రజలకు ఇచ్చిన హిమీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని, ఇకపై ప్రజలు కాంగ్రెస్‌ను నమ్మే స్థితిలో లేరనే విషయాన్ని పార్టీ శ్రేణులు గ్రహించాలని సూచించారు. ఇప్పటికీ రైతు భరోసా, తులం బంగారం, విద్యార్థులకు ఉపకార వేతనాలు, వృద్ధులు, వితంతువులకు పింఛన్ల పెంపు వంటి పథకాల అమలుకు ఆమడదూరంలో ఉన్నాయని, రుణమాఫీపై ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటుందని, కానీ ప్రభుత్వ మంత్రులే పూర్తిస్థాయిలో రుణమాఫీ కాలేదని చెప్పుకోవడం దేనికి నిదర్శనమో అందరు గ్రహించాలని అన్నారు. ప్రభుత్వ పరితీరును గ్రామీణ ప్రాంత ప్రజలు వ్యతిరేఖిస్తున్నారనే విషయం అందరికీ అర్థమవుతుందని, ఇకపై కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితిలో తెలంగాణ ప్రజలు లేరని అభిప్రాయపడ్డారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగిస్తామని, అందుకు మనమందరం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అప్పటి కేసీఆర్ పాలన సంక్షేమ పథకాలను, నేడు అమలవుతున్న సంక్షేమ పథకాల ఫలాలను పోలుస్తూ ప్రజలకు వివరించాలని చెప్పారు. ఖచ్చితంగా రానున్న రోజుల్లో మనదే అధికారం అనే విషయాన్ని ప్రతి కార్యకర్త గుర్తుంచుకోవాలని, పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని కోరారు. పార్టీ అధిష్టానం పిలుపుమేరకు ఈనెల 29న జిల్లా కేంద్రాలలో నిర్వహించే దీక్షాదివస్‌ను విజయవంతం చేసేందుకు గ్రామాల నుంచి తెలంగాణ వాదులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను మర్యాదపూర్వకంగ కలిసిన మేడ్చల్ ఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్, పాల్గొన్న నాయకుల దృశ్యం

## కలెక్టర్ గౌతమ్‌ను కలిసిన ఎంసి చైర్మన్

**శామీర్‌పేట, నవంబరు 27, ప్రభాతవార్త** మేడ్చల్ ఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ ప్రమాణస్వీకారం చేసిన సందర్భంగ మర్యాదపూర్వకంగ మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతమ్‌ను కలిశారు. బుధవారం శామీర్‌పేట ఉమ్మడి మండలం నుంచి ఆయన కలెక్టరేట్‌లోని కలెక్టర్ గౌతమ్‌ను ఛాంబర్‌లో కలిసి సన్మానించారు. ఆ తరువాత జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డిని మేడ్చల్ ఎంసి చైర్మన్ బి.నర్సింలుయాదవ్ మర్యాదపూర్వకంగ కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మూడుచింతలపల్లి మండల కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రామిడి శశిధర్‌రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు మాజీ ఉపసర్పంచు గడ్డం రమేశ్, కీసరి భానుచందర్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో ప్రజాపాలన-కళాయాత్ర కార్యక్రమాలు




శామీర్‌పేట మండలంలోని యాడారంలో ప్రజాపాలన-కళాయాత్ర కార్యక్రమం

**శామీర్‌పేట, నవంబరు 27, ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాలు 2024 సందర్భంగ గ్రామాల్లో కళాయాత్ర ద్వారా సంక్షేమ పథకాలను కళాకారులు పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. బుధవారం శామీర్‌పేట మండలంలోని యాడారం, మురహరిపల్లి, లాల్‌గడిమలక్‌పేట్ గ్రామాల్లో కళాయాత్ర బృందం కళాకారులు పర్యటించి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పాటల ద్వారా ప్రచారం నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు గ్రామాల్లో పర్యటించి ప్రజాపాలన విజయోత్సవాల సందర్భంగ పాటల ద్వారా సంక్షేమ పథకాలను వివరించారు. అదే విధంగ మేడ్చల్ మండలంలోని రావల్‌కోల్, సైదోనిగడ్డ, సోమారం గ్రామాల్లో కళాకారులు కళాయాత్ర నిర్వహించి సంక్షేమ పథకాలను పాటల ద్వారా ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛమైన వాతావరణానికి సౌర విద్యుత్ ఎంతగానో దోహదం




**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త :** స్వచ్ఛమైన వాతావరణం కి సౌర విద్యుత్ ఎంతగానో దోహదపడుతుందని గురునానక్ ఇన్స్టిట్యూషన్స్ వైస్ చైర్మన్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ అన్నారు. బుధవారం సోలారిస్ ఎనర్జీ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఎస్ఈఎస్పీఎల్)తో కలిసి ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ పరిధిలోని గురునానక్ ఇన్స్టిట్యూషన్స్‌లో అద్దె ప్రాతిపదికన 400 కిలోవాట్ల సౌర విద్యుత్ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కళాశాల వైస్ చైర్మన్ గగన్ దీప్ సింగ్ కోహ్లీ మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు 2025 జనవరిలో ప్రారంభం కానుందాని దీంతో ప్రతి ఏడాది 55,400 యూనిట్ల శుద్ధమైన విద్యుత్ ఉత్పత్తి అవుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు, మాజీ డీఆర్డీవో ఛైర్మన్, రక్షణ మంత్రి సలహాదారులు డాక్టర్ జీ సతీష్ రెడ్డి, గౌరవ అతిథులుగా ప్రోగ్రాం డైరెక్టర్, పీజే10 బ్రహ్మోస్ డీఆర్డీఎల్‌డీఆర్డీవో డాక్టర్ జీ రాజా సింగ్ తంగదురై, ఐఐటీ హైదరాబాద్ మెకానికల్ ఏరోస్పేస్ ఇంజినీరింగ్ డిపార్ట్మెంట్ హెడ్ డాక్టర్ అశోక్ కుమార్ పాండే, యునిస్ట్రింగ్ టెక్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ సీఈవో కే శ్రీనివాస రాజు, ఎర్త్ క్లైమేట్ సైన్స్ ఏరియా, ఆర్ఎస్సీ ఇస్రో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ జీ శ్రీనివాసరావు, ఎన్ఆర్ఎస్సీ ఇస్రో హైదరాబాద్ ట్రైనింగ్ ఎడ్యుకేషన్ అండ్ అవుట్‌రిచ్ గ్రూప్ డైరెక్టర్ ఎంఎ ఫైజీ, స్టూడెంట్ అండ్ పబ్లిక్ అవుట్‌రిచ్ డివిజన్ హెడ్ డాక్టర్ ఆర్ శ్రీనివాస్, హెడ్ ఇండియన్ ఫౌండర్ సీఈవో నరేష్, జీఎన్ఐ వైస్ చాన్సలర్, జీఎన్ యూ యండి సైనీ, జీఎన్ఐ చాన్సలర్ జీఎన్‌యూ వైస్‌చైర్మన్ జీఎస్ కోహ్లీ తదితరులున్నారు.

## ఉద్యోగ భద్రత కల్పించాలి : నాగమణి

**చిన్నశంకరంపేట, నవంబరు 27, ప్రభాతవార్త:** కస్తూర్బా పాఠశాలలో పనిచేసే కాంట్రాక్టు ఉపాధ్యాయులకు, సిబ్బందికి ప్రభుత్వం ఉద్యోగ భద్రత కల్పించాలని జిల్లా యుటిఎఫ్ కన్వీనర్ నాగమణి డిమాండ్ చేశారు. బుధవారం చిన్నశంకరంపేటలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. గత 16 సంవత్సరాలుగా పనిచేస్తున్న ఉపాధ్యాయినిలకు, సిబ్బందికి ఆరోగ్య భద్రతా కార్డులు లేవని, సేలవులు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రిన్సిపల్ గీత, మంజూల, శ్రీదేవి, రజిత, కవిత, శోభ పాల్గొన్నారు.



పాదయాత్ర చేస్తూ విచ్చేసిన జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, స్వాగతం పలికిన మండల మాలల నాయకుల దృశ్యం

## స్వార్థ రాజకీయాల కోసం మాల మాదిగల మధ్య చిచ్చు

**కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై ఆందోళన**
**జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్**

**శామీర్‌పేట, నవంబరు 27, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వార్థ పూరిత ఓట్ల రాజకీయం కోసం మాలమాదిగల మధ్య చిచ్చు పెడుతున్నట్లు జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ విమర్శించారు. బుధవారం శామీర్‌పేటలో మాల మహానాడు ఆధ్వర్యంలో మండలానికి విచ్చేసిన మాలల పాదయాత్రకు విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్‌కు ఘనంగ స్వాగతం పలికారు. శామీర్‌పేటలోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి పలువురు నివాళులు అర్పించారు. రాష్ట్ర వ్యాప్తంగ మాలల పాదయాత్ర జరుగుతుందని, దీనిలో భాగంగ శామీర్‌పేటకు పాదయాత్ర చేరుకున్నట్లు వివరించారు. శామీర్‌పేట, ఉప్పరిపల్లి, అంతాయిపల్లి గ్రామాల మీదుగా కీసర మండలానికి మాలల పాదయాత్ర బయలు దేరింది. దీనికి ముందుగా ఈ సందర్భంగ జాతీయ మాలల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మాలమాదిగల మధ్య వైశమ్యాలు తీసుకరావద్దని, మాలలపై అసత్య ప్రచారాన్ని, ఎస్సీ వర్గీకరణ అశాస్త్రీయమైనదని అన్నారు ఈ కార్యక్రమంలో తెలంగాణ మాల మహానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రసిడెంట్ చిప్పల నర్సింగ్‌రావు, మండల అధ్యక్షులు బొమ్మర్ల నాగరాజు, జిల్లా అధ్యక్షులు కందుల శ్రీనివాస్, మోహన్‌కృష్ణ, మండల దళితసేన అధ్యక్షులు వి.మురళి, ప్రధాన కార్యదర్శి ఎన్.బాలేశ్, మాజీ ఎంపిపిలు డి.ఎల్లుబాయిబాబు, నాలిక యాదగిరి, మాజీ జడ్పీటిసి ఎం.అనితలాలయ్య, మాజీ సర్పంచులు జామ్ రవి, భాస్కర్, బాల్‌రాజ్, మాజీ ఎంపిటిసి వెంకటేశ, నాయకులు సుధాకర్, బుర్క వెంకటేశ, జగన్నాధం, శ్రీకాంత్, బాలు, లింగం, మధు, రాజు, స్వామి, రవి, సోము, పర్శరామ్, కాళీదాసు, ప్రకాశ్, మల్లేశ్, రమేశ్, అనిల్, యాదగిరి, గణేశ్, నరేశ్, తదితరులు పలువురు పాల్గొన్నారు.

## గొర్రెల, మేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించాలి



కలెక్టరేట్‌లో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారిని కలిసిన జిల్లా గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ప్రధాన కార్యదర్శి కొమురయ్య,

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 27, ప్రభాతవార్త**

గొర్రెల మేకల పెంపకందారుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి, ఎక్కలదేవి కొమురయ్య, జిల్లా అధ్యక్షులు మేకల కుమార్‌లు ప్రభుత్వాని డిమాండ్ చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లోని జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డాక్టర్ సుధాకర్‌ను వారు పలువురు సభ్యులతో కలిసి విచ్చేసి గొర్రెలమేకల పెంపకందారుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినిపత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ రాష్ట్రంలో గొర్రెల పెంపకం వృత్తిపై ఆధారపడి లక్షలాది మంది కుటుంబాల జీవనం గడుపుతున్నాయన్నారు. రోజురోజుకు వృత్తిలో ఇబ్బందులు ఎదురవుతున్నట్లు వారు తెలిపారు. గత ప్రభుత్వం గొర్రెల పంపిణీ పథకంలో చేసిన నిర్లక్ష్యంపై ప్రతిసారి జీఎంపీఎస్ ఉద్యమించిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రెండవ విడత గొర్రెల పంపిణీని విస్మరించిందని వారు విమర్శించారు. అవినీతి పేరుతో ఏడాది పాటు కాలయాపన చేసిందని, మూడేళ్ల క్రితం వేలాది మంది డబ్బులు వాపస్ ఇచ్చిందన్నారు. దీంతో గొల్లకురుమలు ఆర్థికంగ నష్టపోవటం జరిగిందన్నారు. మరో వైపున సరిపోను నిధులు కేటాయించకుండ ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని వారు ఆరోపించారు. గొల్లకాపరులపై భౌతిక దాడులు జరుగుతున్నాయని, రోడ్డు ప్రమాదాల్లో గొర్రెలు మృతిచెందుతున్నాయని వారు అన్నారు. పశువైద్యశాలల్లో మందులు లేవని డాక్టర్లు చెబుతున్నారని అన్నారు. గొర్రెకాపరులకు రైతుభీమా వర్తిస్తుందని, ఎక్స్‌గ్రేషియా ఇవ్వటం లేదని వారు అన్నారు. గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలకు ప్రభుత్వం ఎన్నికలు నిర్వహించాలని కొమురయ్య, కుమార్‌లు డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించకుండ నిర్వీర్యం చేస్తున్నారని వెంటనే సంఘాలకు ఎన్నికలు జరపాలని వారు డిమాండ్ చేశారు. దళారుల ప్రమేయం లేకుండ నగదు బదిలీ ద్వారా రెండవ విడత గొర్రెల పంపిణీ చేయాలని వారు కోరారు. రాష్ట్ర ప్రభుత్వం గొర్రెలకు, మేకలకు ఉచితంగ ఇన్సురెన్స్ చేయించాలని, ప్రతి మూడు నెలలకు నట్టల నివారణ మందులు వేయాలని, మందులు, వ్యాక్సిన్స్ అందుబాటులో ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని, పశువైద్యశాలలు ఉదయం 7గంటల నుంచే పనిచేసేలా చూడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు సానం మల్లేశ, జిల్లా సహాయ కార్యదర్శి బండారి మల్లేశ, జిల్లా గ్రామ సొసైటీల అధ్యక్షులు చీర గోపాల్, వట్టెల బాలేశ్, బత్తుల వీరేశ్, గూదె రాజయ్య, గార్ల రాములు, బి.సత్తయ్య, పలువురు పాల్గొన్నారు.

## ఫిజియోథెరపీపై అవగాహన ఉండాలి

**చిన్నశంకరంపేట, నవంబర్ 27, ప్రభాతవార్త:** ఫిజియోథెరపిపై అవగాహన ఉండాలని వైద్యుడు సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం నాడు చిన్నశంకరంపేటలోని మండల విద్యావనరుల కేంద్రంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ఫిజియోథెరపి విద్యార్థు లకు ఎలా చేయాలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి పుష్పవేణి, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భోజనంలో నాణ్యత పాటించాలి

**ఎంఆర్ఓ విజేయకుమార్**

**కొడంగల్ రూరల్, నవంబరు 27 (ప్రభాతవార్త) :** కోడంగల్ మండలం అప్పాయిపల్లి ప్రభుత్వ పాఠశాలను, ఎమ్మార్వో విజేయకుమార్ మధ్యాహ్న భోజనాన్ని బుధవారం పరిశీలించారు. విద్యార్థులతో ఆయన మాట్లాడి భోజనం ఎలావుందీ అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మధ్యాహ్న భోజనము పిల్లతో కలిసి చేశారు నిర్వాహకులతో మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం నిర్వహ ణను ప్రతిరోజు అత్యంత బాధ్యతతో విద్యార్థులకు వండి పెట్టాలన్నారు. మధ్యాహ్నం భోజనం ఉపాధ్యాయులందరూ పర్యవేక్షించాలని దుమ్ము, ధూళి లేని బియ్యం శుభ్రంగా కడిగి భోజనం వండే విధంగా చర్యలు తీసుకోవా లన్నారు. సామగ్రి నాణ్యత కలిగి ఉండాలన్నారు. కూరగాయలు, ఆకుకూరలు తాజాగా ఉండేలా చూడాలన్నారు. వంట గదిని పరిశుభ్రంగా ఉంచి భోజనం చేసేలా చర్యలు తీసుకోవాలని, సురక్షిత త్రాగునీరు ఏర్పాటు చేసి భోజనానికి ముందు విద్యార్థులు చేతులు శుభ్రంగా కడుక్కునేలా తగిన సూచ నలు చేయాలన్నారు. నాణ్యతలేని భోజనాన్ని వడ్డిస్తే, నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తే విద్యార్థుల ఆరోగ్యానికి ప్రమాదం అన్నారు. విద్యార్థులు తినే భోజనం వండే సమయంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. అదేవి ధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని నిర్వాహకులకు తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం ఇవ్వాలన్నారు, ఉపాధ్యాయులు కూడా మధ్యా హ్న భోజనాన్ని ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిబంది పల్గిన్నారు.

## వైద్య శిబిరాలు విజయవంతం



ట్రైనింగ్ సెంటర్‌లో ఆరోగ్య శిబిరంలో పరీక్షలు నిర్వహించుకుంటున్న డిసిపి కోటిరెడ్డి

**మేడ్చల్, నవంబర్ 27. ప్రభాతవార్త :** మేడ్చల్ మండలంలోని కండ్లకోయలో గల పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌లో బుదవారం గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా మెడికల్, క్యాన్సర్ స్క్రీనింగ్ శిభిరాన్ని నిర్వహించారు. ఈ శిభిరాన్ని మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి ప్రారంభించి ప్రతి ఒక సిబ్బంది ఈ పరీక్షలు చేయించుకోవాలని, కుటుంబ సభ్యులకు కూడ పరీక్షలు చేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్, పేట్‌బషీరా బాద్ ఎసిపీలు శ్రీనివాస్‌రెడ్డి, రాములు, మేడ్చల్ సీఐ సత్యనారాయణ, ట్రైనింగ్ సెంటర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మూడు రోజుల రైతు పండుగ

**మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ**

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, నవంబరు 27, ప్రభాతవార్త**

ప్రజాపాలన-ప్రజా విజయోత్సవాల్లో భాగంగ ఈ నెల 28నుంచి 30వ తేదీ వరకు మహబూబ్‌నగర్‌లో జిల్లాలో రాష్ట్ర స్థాయిలో రైతు పండుగను ప్రభుత్వం నిర్వహిస్తున్నందున ఈ నెల 29వ తేదీన మేడ్చల్ జిల్లా నుంచి 200మంది రైతులను బస్సులలో తీసుకవెళ్లటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ పేర్కొన్నారు. రైతులకు సంబంధించిన స్టాల్స్‌ను ప్రదర్శన కోసం ఏర్పాటు చేసినందున వాటిని సందర్శించటానికి రైతుపండుగ కార్యక్రమానికి వెళుతున్నట్లు పేర్కొన్నారు. వివిధ కంపెనీలు (ఎరువులు, విత్తనాలు, పురుగు మందులు) సంబంధించిన స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నందున రైతులు తిలకించటానికి ఏర్పాట్లు చేస్తున్నారని అన్నారు. రైతు పండుగ సందర్భంగ రైతుల వర్క్‌షాపు, శాస్త్రవేత్తల చర్చాగోష్టి ఉంటుందని రైతులు పాల్గొనాలని కోరటం జరుగుతుందని ఆమె సూచించారు.

## టిటిడి మాజీ సభ్యుడిని కలిసిన దయాకర్

**శంకర్‌పల్లి, నవంబర్ 27 ప్రభాతవార్త;** స్వామియుగ తులసి ఫౌండేషన్ చైర్మన్, టిటిడి మాజీ సభ్యుదు కే శివకుమార్ ని బుధవారం మరకత శివాలయ ఆల్ ఇండియా చైర్మన్ దయాకర స్వామి మర్యాదపూర్వకంగా కలిశారు. తిరుమల తిరుపతి దేవస్థానంలో కే శివకుమార్ అందించబోయే స్వామికి స్వచ్ఛమైన నెయ్యితో తయారు చేసే లడ్డూల, నిత్యం అందించే కైంకర్యం ప్రజెం టేషన్‌ను ఆయన దయాకర్ స్వామి చేతుల మీదుగా అందుకని తిరుమల బయలు దేరుతున్నారు. శివుని ఆశీస్సులతో కే శివ కుమార్ సంకల్పం నెరవేరుతుందని దయాకర్ స్వామి తెలిపారు.

## రాజ్యాంగ విలువలపై అవగాహన




**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** వెంకటాపూర్‌లోని అనురాగ్ విశ్వవిద్యాలయంలో విద్యార్థులకు రాజ్యా ంగ విలువలపై అవగాహన కల్పించారు. ఏయూ ఎన్ఎస్ఎస్ యూనిట్-4 ఆధ్వర్యంలో 75వ రాజ్యాంగ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు ఉపన్యాసం, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. సీఎస్ఈ విభాగం సమన్వయకర్త ఆర్.కమలాకర్ పోటీలకు న్యాయనిర్ణేతగా వ్యవహరించారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ ప్రోగ్రామ్ అధికారి జి.కిరణ్‌కుమార్, డీఎస్ విభాగ సమన్వయకర్త మనోజ్‌కుమార్‌లు ప్రోత్సాహకంగా పాల్గొన్నారు. విద్యార్థులకు రాజ్యాంగ విలువలపై అవగాహన కల్పించారు. కార్యక్రమం ముగింపులో ప్రాథమికాన్ని ప్రతిజ్ఞగా పునరావృతం చేస్తూ, న్యాయ ం, స్వేచ్ఛ, సమానాత్వం, సౌభ్రాతృత్వం సిద్ధాంతాలపై తమ నిబద్ధతను పునరుద్ఘాటించారు.

## పీఎస్‌లో హోంగార్డ్ ఆత్మహత్యాయత్నం

**ఘట్‌కేసర్, నవంబర్ 27, ప్రభాతవార్త:** భూమి తగాదతో తనకు న్యాయం జరుగడం లేదని ఓహోంగార్డ్ పోలీస్‌స్టేషన్‌లో డీజిల్ మీద పోసుకొని ఆత్మహతా య యత్నానికి పాల్పడిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ సీఐ పరశురాం తెలిపిన వివరాల ప్రకారం.. చర్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో హోంగార్డ్‌గా పనిచేస్తున్న మహమ్మద్ గని హైమద్ (39)కు ఘట్‌కేసర్ రెవెన్యూ పరిధిలోని ఎదులాబాద్‌లో భూమి ఉంది. ఈభూమిపై పాలి వారితో వివాదం ఉండగా ఫిర్యాదు రావడంతో మంగళవారం ఇద్దరిని పోలీసులు పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి గొడవ పడకుండా ఉండాలని సూచించారు. ఫిర్యాదుదారుడైన హోంగార్డ్ గనిహైమద్‌పై ఏలాంటి నేరాలకు పాల్పడవద్దని భూమి విషయంలో పూర్తి విచారణ అనంతరం న్యాయం జరుగుతుందని పోలీసులు తెలియజేశారు. కాగా బుధవారం సాయంత్రం 4 గంటల సమయంలో హోంగార్డ్ గనిహైమద్ ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్‌కు వచ్చి ఇన్‌స్పెక్టర్ సార్‌తో మాట్లాడాలని కోరగా సీఐ చాంబర్ లోపలికి పంపించగా తన వెంట తెచ్చుకున్న బ్యాగులోంచి లీటర్ డీజిల్ బాటిల్ మూత తెరచి తన మీద పోసుకుంటుండగా సీఐ పరశురాం, కానిస్టేబుళ్లు వచ్చి ఆపి డీజిల్ బాటిల్‌ను తీసుకొని పక్కకు పెట్టి అతనికి తిరిగి కౌన్సిలింగ్ ఇచ్చారు. ఫిర్యాదుదారుడు ఇచ్చిన పిటిషన్ మేరకు దర్యాప్తు జరిపి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.